1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 245 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 04 ఆగస్టు 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 245 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 04 August 2025 PAGES : 8 PRICE : 3/-

## విశాఖలో భూఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 03)

విశాఖలో భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. విశాఖ కార్పొరేటర్ మూర్తియాదవ్.. మాజీ సైనికులకు చెందిన భూములకు అనుమతి పత్రాల జారీలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ అయ్యన్నపాత్రుడి పేరు ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై స్పందించిన అయ్యన్నపాత్రుడు విశాఖ మండలం ఎండాడ-2లోని -మిగతా 2లో

## దేశానికి సేవ చేయడం గౌరవం

### గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 03)

'గవర్నర్ పదవి ఇవ్వడానికి ముందు ప్రధానమంత్రి ఫోన్ చేశారు. అయితే ఆయన గవర్నర్ పదవి అని చెప్పకుండా మీ సేవలను ఉపయోగించుకుంటున్నామన్నారు. నా దేశం కోసం పనిచేయడాన్ని గౌరవంగా భావిస్తున్నా సర్ అని చెప్పా. ఆ సేవలు ఎందుకోసం అని అడగలేదు. ఏమొచ్చినా నా దేశం కోసమే, అందుకు ఏం చేయాలన్నా చేస్తా అన్నది నా భావన' అని గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు పేర్కొన్నారు. దీనిపై చంద్రబాబుతో మాట్లాడినట్లు ప్రధానమంత్రి చెప్పారన్నారు. రాష్ట్రపతి నోటిఫికేషన్ విడుదలైన వెంటనే చంద్రబాబుకు ఫోన్ చేసి నా పేరు సిఫార్సు చేసినందుకు -మిగతా 2లో

## 'ఆ ఓటరు కార్డు అప్పగించండి..' తేజస్వీకి ఈసీ నోటీసులు




(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 03)

బిహార్ ఓటర్ల జాబితా ముసాయిదాలో తన పేరు లేదని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఆరోపించడంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి స్పందించింది. ఆ కార్డు అధికారికంగా జారీ చేసింది కాదని, సమగ్ర దర్యాప్తు జరిపేందుకు దానిని అప్పగించాలంటూ నోటీసులు జారీ చేసింది.

"ఆగస్టు 2న పట్నాలో విలేకరుల సమావేశంలో తేజస్వీ చూపించిన గుర్తింపు కార్డు అధికారికంగా జారీ చేసింది కాదు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఆ కార్డును అప్పగించాలని కోరుతున్నాం" అని పేర్కొంటూ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్‌కు ఎన్నికల సంఘం అధికారులు లేఖ రాశారు. మరోవైపు తన ఓటరు కార్డు నంబరు మార్చారని తేజస్వీ చేసిన వాదనను జిల్లా కలెక్టర్ తిరస్కరించారు. 2020 అసెంబ్లీ ఎన్నికలసమయంలో దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న ఓటరు గుర్తింపు నంబరు కూడా ఇదేనన్నారు.

మరోవైపు ఓటరు గుర్తింపు కార్డుపై తేజస్వీ యాదవ్ చేసిన ఆరోపణలపై బిహార్‌లోని ఎన్డీయే కూటమి పక్షాలు మండిపడ్డాయి. రెండు కార్డులు కలిగి ఉండటం చట్టవిరుద్ధమని, అందుకు ఆయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశాయి. రాహుల్ గాంధీ చెప్పిన "ఆటమ్ బాంబు' ఇదేనా అని విమర్శలు గుప్పించాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష కూటమి ఓటమి చవిచూస్తుందని, ఇటీవల ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్‌ను అందుకు సాకుగా చూపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. ఇటీవల ఈసీ ప్రకటించిన ప్రత్యేక సమగ్ర సవరణ -మిగతా 2లో

# బాపట్ల జిల్లా క్వారీ ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి



- బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీలో ఘోర ప్రమాదం
- పనిచేస్తుండగా కూలిన రాళ్లు.. కార్మికులు దుర్మరణం
- ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం
- ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సూచన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 03)

బాపట్ల జిల్లాలోని బల్లికురవ క్వారీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుని కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్వారీలో పనులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా రాళ్లు కూలిపడటంతో ఈ విషాదం జరిగింది. ఈ ఘటనలో పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రమాద వివరాలు తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు స్పందించారు. కార్మికులు మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. గాయపడిన వారికి తక్షణమే అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే సమయంలో, ఈ ప్రమాదం జరగడానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## మోదీ చేతిలో ఈసీ తోలుబొమ్మ ఖర్గే



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 03)గత సార్వత్రిక ఎన్నికల్లో భాజపాకు 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగ మూలస్వరూపాన్నే మార్చేసే వారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ప్రచారసభలతో ప్రజలను చైతన్యపరచడం ద్వారా వారికి ఆ భారీ విజయం దక్కకుండా చేసిన ఘనత రాహుల్ గాంధీదేనని తెలిపారు. దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో శనివారం జరిగిన న్యాయవాదుల సదస్సులో మాట్లాడుతూ ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'మోదీ చేతిలో తోలుబొమ్మలా ఈసీ మారింది. ప్రత్యేక ముమ్మర సవరణ పేరుతో బిహార్‌లో లక్షల మంది పేదలను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఇదే చేయబోతున్నారు' అని ఖర్గే ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పంపిన సందేశాన్ని సదస్సులో చదివి వినిపించారు.

## చంద్రబాబుపై నోరు పారేసుకుంటూ జగన్ రాక్షసానందం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 03)

వైకాపా చేస్తున్న చిల్లర రాజకీయాలు చూస్తుంటే తనకు చాలా బాధగా ఉందని మంత్రి పార్థసారథి అన్నారు. రాజకీయాలు హుందాగా ఉండాలని.. విధ్వంసకరరీతిలో చేయకూడదని హితవు పలికారు. జగన్ మాటల్లో అసహనం కనిపిస్తోందన్నారు. కూటమి పాలనలో కక్షసాధింపు రాజకీయాలు ఉండబోవని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుపై నోరు పారేసుకుంటూ జగన్ రాక్షసానందం పొందుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. "తప్పు చేసిన వైకాపా నేతలపై చట్టపరంగా చర్యలు ఉంటాయి. ప్రభుత్వ కక్ష సాధింపు ఏమీ లేదు. రాష్ట్రాన్ని -మిగతా 2లో

## రూ.వేల కోట్ల పెట్టుబడులు వస్తుంటే జగన్‌కు కనపడటం లేదా?

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 03)

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మాజీ సీఎం జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి సత్య కుమార్ అన్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో డబ్బు బయటపడుతోందని.. వాటిని లెక్కించిన వ్యక్తి జగన్ అనుచరుడు కాదా? అని సత్య కుమార్ ప్రశ్నించారు. తిరుపతిలోని భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ నిరాధారమైన ఆరోపణలు -మిగతా 2లో



## గంటల వ్యవధిలో.. రాష్ట్రపతితో మోదీ, అమిత్ షా భేటీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 03)

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. మధ్యాహ్న సమయంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్రపతితో భేటీ అయిన విషయం తెలిసిందే. వీరి వరుస భేటీల వెనక కారణాలు తెలియనప్పటికీ గంటల వ్యవధిలోనే ఇరువురు కీలక నేతలు రాష్ట్రపతితో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు కొనసాగు తున్నాయి. జులై 21న మొదలైన సమావేశాలు ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. ఇటీవలే ఆపరేషన్ సిందూర్‌పై ఉభయ సభల్లో చర్చ జరిగిన సంగతి తెలిసిందే.

## ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు: బిల్ గేట్స్ కీలక విశ్లేషణ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 03)

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, దాని ప్రభావంపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. ఏఐ



రాకతో పారాలీగల్స్, ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్ల వంటి కొన్ని ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన అంగీకరించారు. -మిగతా 2లో

**మొదటిపేజీ తరువాయి**

## విశాఖలో భూఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలి

5.10 ఎకరాల భూమికి సంబంధించి ఎన్‌వోసీ జారీ ప్రక్రియపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరముందని మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు లేఖ రాశారు. ఆర్థిక రాజధాని, ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో ఎంతో విలువైన భూములు ఆక్రమణలకు గురవుతున్న నేపథ్యంలో తక్షణమే సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖలో భూ ఆక్రమణలపై గతంలోనూ తాను గళం విప్పానని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

## దేశానికి సేవ చేయడం గౌరవం

ధన్యవాదాలు చెప్పా.. అంతకు ముందే ఈ విషయం బయటికొస్తే బాగుండదని తాము నిశ్శబ్దంగా ఉన్నామని అశోక్ గజపతిరాజు తెలిపారు. గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, హోం మంత్రులను కలవడానికి దిల్లీకొచ్చిన ఆయన ఇక్కడి గోవాసదన్‌లో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.నాణేనికి రెండోవైపు ఇది: 'గవర్నర్ పదవి ఆసక్తికరంగా ఉంది. నాణేనికి రెండోవైపు దశాబ్దాలుగా పనిచేసిన మాలాంటి వాళ్లకు ఇది కొత్త. నేను తెలుగువాడినైనా గవర్నర్‌గా చేసిన ప్రమాణం ప్రకారం గోవా ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆ పనిచేయకపోతే నేను చేసిన ప్రమాణానికి అర్థం ఉండదు. మంత్రిగా ఉన్నా, గవర్నర్‌గా ఉన్నా స్వతంత్ర భావాలతో పనిచేయడం ముఖ్యం. విద్యుక్త ధర్మాన్ని నిలబెట్టుకున్నప్పుడే ఏ వ్యక్తికైనా సంతృప్తి దక్కుతుంది' అని పేర్కొన్నారు

## 'ఆ ఓటరు కార్డు అప్పగించండి..' తేజస్వీకి ఈసీ నోటీసులు.

జాబితాలో తన గుర్తింపు కార్డు నంబరు కనిపించలేదని, రాష్ట్రంలో 65 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. దీనిపై స్పందించిన ఈసీ.. అవి నిరాధారమని స్పష్టం చేసింది. ముసాయిదా జాబితాలో 416 క్రమ సంఖ్య వద్ద తేజస్వి పేరు ఉందని, ఆయన చెప్పిన కార్డు ఫోర్జరీ చేశారా? అనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపింది. ఈ క్రమంలోనే ఆ కార్డును తమకు అప్పగించాలంటూ లేఖ రాసింది.

## ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు: బిల్ గేట్స్ కీలక విశ్లేషణ

అయితే, ఇదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐ ఒక గొప్ప వరంగా మారుతుందని, అనేక రంగాల్లో ఉత్పాదకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం ఏఐ సామర్థ్యాలపై మాట్లాడుతూ, టెలిసేల్స్, టెలి సపోర్ట్ వంటి పనులతో పాటు సాధారణ కోడింగ్ టాస్క్‌లను కూడా ఏఐ సమర్థవంతంగా నిర్వహించగలదని బిల్ గేట్స్ పేర్కొన్నారు. అయితే, అత్యంత సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను ఎదుర్కొనే స్థాయికి ఏఐ ఇంకా చేరుకోలేదని స్పష్టం చేశారు. ఈ స్థాయికి చేరడానికి ఒకట్రెండు సంవత్సరాలు పడుతుందా లేక దశాబ్ద కాలం పడుతుందా అనే దానిపై నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఆయన వివరించారు.

ఏఐ పరిశోధనలో కనిపిస్తున్న వేగవంతమైన పురోగతి తనను ఆశ్చర్యపరిచిందని గేట్స్ తెలిపారు. ముఖ్యంగా అల్ప ఆదాయ దేశాలలో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ఉత్పాదకతను పెంచడానికి ఏఐకి అపారమైన అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సరైన పద్ధతిలో వినియోగిస్తే, ఏఐ మానవాళి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

గతంలో పరిశ్రమల్లోకి రొబోటిక్ ఆర్మ్స్ వచ్చినప్పుడు బ్లూ-కాలర్ ఉద్యోగాలపై ఎలా ప్రభావం పడిందో, ఇప్పుడు ఏఐ రాకతో వైట్-కాలర్ ఉద్యోగాలపై అలాంటి ప్రభావమే ఉంటుందని ఆయన పోల్చారు. ఈ మార్పులకు అనుగుణంగా ప్రపంచం సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

## చంద్రబాబుపై నోరు పారేసుకుంటూ జగన్ రాక్షసానందం

వైకాపా ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టింది.. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. అసలు వైకాపా ఓ రాజకీయ పార్టీలా వ్యవహరిస్తోందో? లేదో? జగన్ ఆలోచించుకోవాలి. ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్న ఆ పార్టీ నేతలు రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి"అని పార్థసారథి డిమాండ్ చేశారు.

## రూ.వేల కోట్ల పెట్టుబడులు వస్తుంటే జగన్‌కు కనపడటం లేదా?

చేస్తున్నారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందని సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసు వ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం సరికాదు. రూ.వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తుంటే జగన్‌కు కనపడటం లేదా? మద్యం కుంభకోణంలో పాత్రధారులు మాత్రమే దొరికారు.. ప్రధాన సూత్రధారి ఒక్కరే. తమ తప్పు లేదని వైకాపా నేతలు అద్భుతంగా నటిస్తున్నారు. ఈ కేసుపై చట్టపరిధిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలకు జగన్ వచ్చి ప్రజాసమస్యలపై చర్చించాలి" అని సత్య కుమార్ అన్నారు.

## 30 యాక్ట్‌ను తొలగించాలి

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 3) కరేడు గ్రామంలో పోలీస్ వారు పెట్టిన 30వ యాక్టును వెంటనే తొలగించాలని రైతు ఉద్యమ నాయకుడు , 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంతంగా ఉన్న మా గ్రామంలో ఇలాంటి యాక్టులు పెట్టి రైతు ఉద్యమాన్ని అణిచివేయాలని చూడటం తగదని తెలిపారు. రైతులకు మద్దతుగా వస్తాము అంటున్న నాయకులను మా గ్రామంలోకి రానివ్వకుండా అడ్డుకోవడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతుల భూములను బలవంతంగా లాక్కోవాలని చూస్తుంటే భూములను కాపాడే విధంగా వివిధ సంఘాల నాయకులు మా గ్రామానికి వస్తుంటే శాంతి భద్రత సమస్య ఉన్నది అంటూ పోలీసు వారు సభలు సమావేశాలు ఏర్పాటు చేసుకోకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే పోలీసు వారు 30యాక్ట్ వెంటనే తొలగించాలని శ్రీనివాసులు పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. లేనియెడల త్వరలో చలో అమరావతి కార్యక్రమం నిర్వహించవలసి వస్తుందని శ్రీనివాసులు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పర్యటనను విజయవంతం చేయండి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

ఒంగోలులోని బిజెపి జిల్లా కార్యాలయంలో 7వ తేదీన జరుగు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఒంగోలు పర్యటన కార్యాచరణను రూపుదిద్దుకోవటానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు సేగ్గెం శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా 20 సూత్రాల అమలు రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ లంకా దినకర్ పాల్గొని దిశా నిర్దేశం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7వ తేదీన ఒంగోలులో జరిగే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పర్యటన విజయవంతం చేయాలని 8 అసెంబ్లీ నియోజక వర్గాల నుండి ప్రతి మండలమునుండి కార్యకర్తలు తరలి రావాలని ప్రజలను సమీకరించటములో మండలాధ్యక్షులు, అసెంబ్లీ ఇంచార్జి లు కీలక భూమిక పోచించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ జిల్లాలో జరగని విధముగా ఒంగోలులో సభ జరగాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు జరిగాయని కార్యకర్తలు విరివిగా పాల్గొని రాష్ట్ర అధ్యక్షుడు వారి సభను జయప్రదం చేయాలని కోరారు. ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జి వైసీ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన జరుగు పీవీఎన్ మాధవ్ సభ కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదమౌతుందన్నారు. కారణమేమనగా11సంవత్సరాల మోడీ పరిపాలనా విధానము, ఇటీవల కాశ్మీర్‌లోని పెహల్గాం లో జరిగిన సంఘటన చూచిన ప్రతి భారతీయుడి రక్తం మరిగి పోయిందని మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సైన్యానికి పూర్తి అధికారాలు ఇచ్చి ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ మీద దాడి చేసి పాకిస్తాన్ కొన్నేళ్ళ పాటు కోలుకోలేని దెబ్బ తీసిన తరువాత భారత దేశంలో ప్రతి గ్రామములో. ప్రతి ఇంట్లో ఇదే చర్చ నడిచిందని ఈ దేశములోని 146కోట్ల మంది సురక్షితముగా ఉండాలంటే నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని బిజెపి మాత్రమే దేశాన్ని రక్షించ గలదనే నమ్మకము విశ్వాసము ప్రతి భారతీయుడిలో కలిగిందని కావున బిజెపి ఆధ్వర్యములో ఈ నెల 7 న ఒంగోలులో పీవీఎన్ మాధవ్ సభకు దేశభక్తి పరులందరూ స్వచ్ఛందంగా వచ్చి విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాకినేని అమరసింహ, అశోక్‌రెడ్డి, నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్, మంచాల ప్రసాదరావు, ఆషా రావు, శ్రీనివాసులురెడ్డి, రమణయ్య, నాగేశ్వరరావు,లక్ష్మణ్, సీతారామయ్య, శివాజీ యాదవ్, రవి యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, కాటా రాధకృష్ణమూర్తి, రాజేశ్ వర్మ, అనిల్, రాజశేఖర్, రమాదేవి, అపర్ణ, కటారి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## బాబు షూరిటీ మోసం గ్యారంటీలో పాల్గొన్న నాయకులు



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, ఆగస్టు 3)

మండలంలోని గుడిపాటిపల్లి గ్రామపంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి తరలివచ్చారు. కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్‌కి గుడిపాటిపల్లి గ్రామ అశేష ప్రజానికం స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగస్టు 19, 20 తేదీలలో జరిగే ఐద్వా ప్రకాశం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి విజ్ఞప్తి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా 13వ మహాసభలు కొండేపిలో ఆగస్టు 19, 20 తేదీల్లో జరుగుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఐద్వా జిల్లా ఆఫీసులో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ 1936 ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం ఏర్పడిందని తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న మహిళా సంఘాలను కలిపి 1981లో దేశవ్యాప్తంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అనే పేరుతో ఏర్పడిందని తెలిపారు. నేడు దేశంలో కోటి 30 లక్షల మంది సభ్యులతో ఐద్వా అన్ని రాష్ట్రాల్లో మహిళా సమస్యలపై ఉద్యమాలు సాగిస్తుందని తెలిపారు. మహిళా హక్కుల తో పాటు సమాజంలో ప్రజలపై పాలకుల మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు పోరాటాల్లో ఐద్వా ముందు పీఠిన ఉంటుంన్నదని తెలిపారు. సామాజిక ఉత్పత్తిలో వారి పాత్ర గణనీయంగా ఉందని ముఖ్యంగా వ్యవసాయ రంగంలో 70% పైగా మహిళలే పని చేస్తున్నారని తెలిపారు. వారి శ్రమకు ఈ పాలకులు విలువ ఇవ్వటం లేదని అన్నారు. సనాతన సాంప్రదాయాలు, పితృ స్వామిక భావజాలమే దానికి కారణమని అన్నారు. అటువంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఐద్వా పోరాటాలు చేస్తున్నదన్నారు. పాలకులు ప్రజా పంపిణీ వ్యవస్థను బలహీనపరిచి, ఆహార భద్రతకు తూట్లు పొడుస్తున్నారని, గ్రామీణ పేదలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్నారని, వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో ముంచుతున్నారని అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు మహిళలను సమాయత్వం చేస్తున్న ఐద్వా మహాసభలకు ప్రజలందరూ తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిల మాట్లాడుతూ అధిక ధరలు అరికట్టాలని, విద్యా, వైద్యం ఉపాధి పరిస్థితులు మెరుగుపరచాలని, సామాజిక బాధ్యతలను ప్రభుత్వాలు నెరవేర్చాలని ఐద్వా అనేక పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న కుటుంబ హింస, లింగ వివక్షత, పని ప్రదేశాల్లో రక్షణ లేకపోవడం, సమాన వేతనాలు, సమాన హక్కుల కోసం నిత్యం ఉద్యమాలు సాగిస్తున్నదని తెలిపారు. గత మూడు ఏళ్ల కాలంలో నిర్వహించిన ఉద్యమాలు సమీక్షించుకొని భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ మహాసభల్లో కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 250 మంది మహిళలు హాజరవుతారని ఈ మహాసభల జయప్రదానికి ప్రజలు అన్ని విధాల సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు ఉసా రాజ్యలక్ష్మి, నెరుసుల మాలతి, ఎ ఆదిలక్ష్మి, కె ప్రసన్న, భావన రాజ్యలక్ష్మి, డి శారా, కె రాజేశ్వరి, శాంత కుమారి, కె అనంతలక్ష్మి, టి లక్ష్మి పాల్గొన్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# కమిషనరా మజాకా....!

## ఆర్యవైశ్యులే టార్గెట్

- పొదిలి నగర పంచాయతీలో ఇష్టానుసారంగా వ్యవహరింపు
- కొందరు వ్యాపారులు మిత్రులు, మరికొందరు శత్రువులు
- ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్న కమిషనర్
- గత ఎన్నికల్లో ఎమ్మెల్యే కందుల గెలుపులో కీలకంగా వ్యవహరించిన ఆర్యవైశ్య సామాజిక వర్గం
- వైసీపీ నుంచి ఆర్యవైశ్యుడు బరిలో ఉన్నా
- కందుల వైపే మొగ్గు చూపిన ఆర్యవైశ్యులు
- అభివృద్ధి పేరుతో నేడు ఆర్యవైశ్యులే టార్గెట్
- ఆక్రమణలు, అక్రమ సాగర్ కుళాయిలు అన్నింటిలోనూ ఆర్యవైశ్యుల పైనే తొలి వేటు
- ప్రజా సమస్యల పై కమిషనర్ తీరును ఎండగట్టిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్
- మొదటి వార్డు నుంచి అక్రమ సాగర్ కుళాయిలు తొలగించాలని వాదనకు దిగిన వైనం
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో పార్టీకి చెడ్డపేరు
- అభివృద్ధి పేరుతో కక్ష సాధింపులు
- మున్సిపాల్టీలో పని చేస్తున్న సిబ్బంది ఇళ్ళకు ఉన్నా అక్రమ కనెక్షన్‌లు తొలగించిన దాఖలాలు శూన్యం
- ప్రతి నిత్యం 25 ఫొటోలతో పబ్లిసీటీకి ప్రాధాన్యమిస్తున్న కమిషనర్









(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 3)

కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి వ్యవహార శైలి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వివాదస్పదంగానే ఉంది. తొలి నుంచి ఆయనకు నాయకులంటేనే పడదు. ఏ వార్డులో ఏ పని చేసినా స్థానిక నాయకులకు కనీస సమాచారం ఇవ్వరు. గత వైసీపీ పాలనలో వాలంటీర్లు ఏ విధంగా పని చేసి వైసీపీ ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కే విధంగా చేయడంలో కీలకంగా వ్యవహరించారో నేడు పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కూడా అదే విధంగా ప్రవర్తిస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాయకులతో సంబంధం లేకుండా నేను ఒక్కడినే పని చేస్తున్నానని చెప్పేందుకు పనులు చేస్తూ, సమస్యలు వస్తే మాత్రం నాయకులు చెబితే నేను వినాలా అంటూ హుంకరిస్తున్నారు. పొదిలిలో ఏ అధికార పార్టీ నాయకుడికి విలువ ఇవ్వలేదనేది ఆ పార్టీ నేతలే బహిరంగంగా చెప్పడం విడ్డూరం....గడిచిన మూడు నెలల్లో గతంలో ఏ అధికారులు తీసుకురానంత చెడ్డ పేరును ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి తెచ్చిపెట్టాడు అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పొదిలికి వచ్చినపుడు మాత్రం మీరు ఏమి చెబితే అదే చేస్తానంటూ దండాలు పెడుతున్నారు. పొదిలి కమిషనర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టి దాదాపు 100 రోజులకు దగ్గరవుతుంది. ఈ 100 రోజుల్లో ప్రతి నిత్యం 25 ఫొటోలతో సోషల్ మీడియాలో పబ్లిసిటీ కోసం ప్రాధాన్యత తప్ప ఆయన చేసి ఏ పని కూడా ఎవరికీ ఉపయోగపడని పరిస్థితి ఉంది. ఆక్రమణల తొలగింపు పర్వం ప్రారంభించి 100 రోజులు గడుస్తున్నా ఇంకా పొదిలి పట్టణంలో పాతిక భాగం ఊరు కూడా ఆక్రమణలు తొలగలేదు. కాలయాపన తప్ప చేసింది శూన్యం. కేవలం ఎమ్మెల్యేను ప్రజల చేత తిట్టించడమే పనిగా పెట్టుకున్నాడని ప్రజలు, వ్యాపారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సైతం వాపోతున్నారు. ఓ పద్ధతి ప్రకారం కాకుండా తన సొంత అజెండాతో కమిషనర్ అభివృద్ధి పేరుతో ఆక్రమణల తొలగింపు చేపట్టారు. పొదిలి ఊరు గట్టిగా ఒక కిలో మీటరు నుంచి 2 కిలో మీటర్ల మేర ప్రధాన రహదారి విస్తరించి ఉంది. ఆ ప్రధాన రహదారికి ఇరువైపులా ఆక్రమణలు తొలగించడానికి ఆయనకు మూడు నెలలు పట్టిందంటే ఆయన ఏ విధంగా పని చేస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు. ప్రతి నిత్యం అక్కడ పని చేశా, ఇక్కడ పని చేశా అంటూ వాట్సప్ గ్రూపుల్లో మాత్రం ఓ పాతిక ఫొటోలు వేయించుకోవడానికే ప్రాధాన్యం. ఆక్రమణల పర్వం ముగియక ముందే ఆక్రమణల తొలగింపులో పాల్గొన్న జెసిబి, ట్రాక్టర్లకు నగదు చెల్లింపులో కూడా ఆలస్యం జరుగుతుందని సదరు పనులు చేసిన వాహన యజమానులు అల్లాడిపోతున్నారు. వీరికి డబ్బులు చెల్లించేందుకు మున్సిపాల్టీలో నిధులు లేకపోవడంతో అక్రమ సాగర్ కుళాయిల పేరుతో డబ్బులు వసూలు చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇందుకు తొలి వేటుగా ఆర్యవైశ్యులను ఎంచుకున్నారు. ఆర్యవైశ్యుల ఇళ్ళు, వ్యాపార సంస్థల జోలికి వెళితే వారు నోరు తెరవకుండా డబ్బులు చెల్లిస్తారని వారిని బూచీగా చూపి పట్టణంలో మిగిలిన ప్రాంతాల్లో నిధులు వసూలు చేద్దామనుకున్నారు కమిషనర్. అయితే ఎప్పుడు శాంతంగా ఉండే ఆర్యవైశ్యులు కమిషనర్ తీరుపై నిరసన గళం ఎత్తారు. అదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఇంటి సమీపంలో ఆర్యవైశ్యులు, ఇతర కులాలకు సంబంధించి అక్రమంగా సాగర్ కుళాయి ఏర్పాటు చేసుకున్నారంటూ వాటిని తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆ ప్రాంత మహిళలు పోగయ్యారు. భాస్కర్‌కు వారు తమ సమస్యను మొరపెట్టుకున్నారు. దీంతో కమిషనర్ పై గునుపూడి భాస్కర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన ఎన్నికల్లో ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే నారాయణరెడ్డి గెలుపులో కీలకంగా వ్యవహరించారన్నారు. సాగర్ నీరు ఎన్ని రోజులకు ఒక సారి విడుదల చేస్తారో వివరాలు చెబితే తామే దగ్గరుండి ప్రజల నుంచి ఒక్కో కనెక్షన్‌కు రూ.10,500 చెల్లించే విధంగా చూస్తామన్నారు. సాగర్ జలాలు 15 రోజులకు ఓ సారి విడుదల చేస్తూ కనెక్షన్‌కు డబ్బులు చెల్లించాలంటే ఎలా అని ప్రశ్నించారు. పైగా పట్టణంలో 20 వార్డులు ఉన్నా 1వ వార్డు నుంచి తొలగింపుకార్యక్రమం చేపట్టకుండా కేవలం ఆర్యవైశ్యులు, నోరు మెదపని ప్రాంతాల్లో ఇండ్ల మీదకు వెళ్ళి అక్రమ సాగర్ కుళాయి ల పేరిట తొలగించడం సరైన పద్ధతి కాదని ఆగ్రహించారు. దీంతో గత్యంతరం లేక కమిషనర్ వెనుదిరిగారు. పొదిలి నగర పంచాయతీలో కమిషనర్ వైఖరి పై ప్రజలు, వ్యాపారస్తుల ఆగ్రహం, విమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి. అధికార యంత్రాంగం కేవలం ఒక్క ఆర్యవైశ్య సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుంటూ కమిషనర్ వ్యవహరిస్తున్న తీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఆర్యవైశ్యుల ఇళ్ళు, వ్యాపార సంస్థల వద్ద ఆక్రమణలు, అక్రమ సాగర్ కుళాయిల పేరిట జరిగిన దాడుల్లో ప్రధానంగా ఆర్యవైశ్యులే బలికావడం గమనార్హం.

### ఎన్నికల్లో కీలక మద్దతు ఇచ్చిన వర్గానికే దెబ్బలు

2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న కందుల నారాయణరెడ్డి గెలుపులో ఆర్యవైశ్యుల మద్దతు కీలకపాత్ర పోషించింది. పార్టీలోని వర్గపారపత్యం, స్థానిక సంబంధాల మధ్య జరిగిన వివాదాల మధ్య, వైసీపీ తరపున బరిలోకి దిగిన అభ్యర్థి కూడా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందినవాడే అయినప్పటికీ, పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు కందులకే మద్దతు ప్రకటించారు. ఇది ఆ ఎన్నికల ఫలితాల పై స్పష్టమైన ప్రభావాన్ని చూపింది. ఇప్పుడు ఆర్యవైశ్యులు అనుచితంగా టార్గెట్ అవుతుండటం, అక్రమాల పేరిట కేవలం వారి ఇళ్లలోనే, వ్యాపార సముదాయాల పైన కమిషనర్ కక్ష పూరిత దాడులు చేయడం ఎమ్మెల్యే పై వ్యతిరేకతకు దారితీస్తోంది. ఇది న్యాయం కాదని, కేవలం కక్ష తీర్చుకోవడమే అని పలువురు నేతలు ఖండిస్తున్నారు.

# వెలవెలబోతున్న బాపట్ల కళకళలాడుతున్న చీరాల

## మసకబారుతున్న బాపట్ల బ్రాండ్ ఇమేజ్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 3)

బాపట్ల జిల్లా ఏర్పాటుతో బాపట్ల బి చీరాల జంట నగరాలుగా రూపుదిద్దుకొని అభివృద్ధి పథంలో కొనసాగుతాయని అందరూ భావిస్తున్న వేళ, బాపట్ల కళ తప్పి వెలవెలబోతుండగా, చీరాల కొత్త శోభతో కళకళలాడుతోంది. ఆది నుండి వ్యాపార కేంద్రంగా (తరువాయి 4లో...)




# కిడ్నీ బాధితుడికి స్నేహితుల ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1979-81 సంవత్సరంలలో ఇంటర్మీడియట్ చదివిన సన్నె పోగు జార్జి భార్యకు గత ఏడాది నుంచి ఒక కిడ్నీ చెడిపోయి నందు వలన డయాలసిస్ చేయించి ఉన్నాడు. ఇతడు ఏ ఆధారం లేకుండా ఇబ్బంది పడుతున్నాడు. తన మిత్రులు, కుటుంబీకుల సహాయంతో జీవనం సాగిస్తున్నాడు. తన భార్యకు అనారోగ్య పరిస్థితుల వలన చాలా ఇబ్బందులకు గురయ్యాడు. ఈ విషయాన్ని గమనించి అదే కాలేజీలో ఇంటర్మీడియట్ చదివిన 1976-78- 1980-82 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు ఆదివారం స్నేహితుల దినోత్సవ సందర్భంగా జార్జికి రూ.10,000లు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ తాము గత నెల (తరువాయి 4లో...)




# కూటమి ప్రభుత్వం.... ప్రజా ప్రభుత్వం...!

ప్రకాశం జిల్లా అభివృద్ధి
కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం
చౌకబారు రాజకీయాలు మానుకోవాలి
వైసిపి నాయకులకు హితవు
జిల్లా అభివృద్ధికి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలని పిలుపు
తెలుగుదేశంపార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్
డాక్టర్ నూకసాని బాలాజీ

4

# జర్నలిస్టుల డిమాండ్స్‌డే ను విజయవంతం చేయండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆగస్టు 4న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. సుదీర్ఘకారంగా పెండింగ్ లో వద్ద జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపు, పెన్షన్ చెల్లింపు, అక్రిడిటేషన్ల జారీకి వీలుగా కొత్త జీవో తీసుకురావడం, మీడియాలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల అవార్డులను ప్రధానం చేయడం, రాష్ట్ర కేంద్రంలో వృద్ధ జర్నలిస్టుల కోసం ఓల్డ్ ఏజ్ హెూం నిర్మాణం తదితర అంశాలపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కోరుతోంది. ఫెడరేషన్ జిల్లా శాఖలో అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్లకు ఆయా సమస్యలపై వినతి పత్రాలను అందించాలి. జిల్లాల్లో పర్యటనలో ఉన్న మంత్రులకు తప్పనిసరిగా వినతిపత్రం అందించాలి. అన్ని జిల్లా శాఖలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఎస్ వెంకట్రావు అధ్యక్షుడు, జి ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి తెలిపారు.

# కమిషనరా మజాకా....!

**అభివృద్ధి పేరిట కక్ష?**

అభివృద్ధి పేరుతో కమిషనర్ కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారు. అందులో ఆర్యవైశ్యులతో పాటు కొన్ని కులాలకు చెందిన వారు మదనపడుతున్నారు. ప్రశ్నించిన లేక నాయకుల రెకమెండేషన్ చేసిన వారి పట్ల మరింత అమానుషంగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలున్నాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత ఆక్రమణల తొలగింపు చేపట్టడం ఇందుకు నిదర్శనం. ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని స్థానిక స్టేట్ బ్యాంకు నుంచి కాలేజీ రోడ్డు వరకు మాత్రమే ఆక్రమణలు తొలగించారు. కాలేజీ రోడ్డు వీధి దాటిన తర్వాత నుంచి మార్కాపురం అడ్డ రోడ్డు వరకు గడిచిన 100 రోజుల్లో ఎలాంటి ఆక్రమణల తొలగింపు చేపట్టలేదు. అడ్డ రోడ్డు వద్ద కూడా కేవలం నాలుగు షాపులు తొలగించి అక్కడ వర్షం పడిన సమయంలో ప్రజలకు నానా కష్టాలు పడే విధంగా చేశారు.

**ఫొటోలు, ప్రచారం ఎక్కువ – న్యాయ పరిరక్షణ తక్కువ**

కమిషనర్ పై మరో కీలక విమర్శ ఏమిటంటే ప్రతి రోజూ పబ్లిసిటీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ రోజుకు కనీసం 20 నుంచి 25 ఫొటోలు విడుదల చేస్తూ సొంత ప్రచారానికి ప్రాధాన్యత ఇస్తున్నా, నిజమైన సమస్యల పై మాత్రం చర్యలు గాలికొదిలేసినట్టుగా వ్యవహరిస్తున్నారన్నది విమర్శ. అక్రమ కుళాయిలదే ప్రధాన సమస్యగా చెబుతూ శానిటేషన్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం నిర్వహణ వంటి అసలు సమస్యల పై మాత్రం ఎటువంటి చర్యలు లేకపోవడం ప్రజల్లో అసహనాన్ని కలిగిస్తోంది. ప్రజా సమస్యలతో పని చేయని అధికారులకు ప్రచారం వల్ల ఏం లాభం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**అత్యవసరంగా పరిపాలన సమీక్ష అవసరం**

ఈ పరిణామాలన్నింటి మధ్య ప్రజలు, స్థానిక సంఘాలు, వాణిజ్య సంఘాలు ఒకే మాట చెబుతున్నాయి. పరిపాలన సమీక్ష అత్యవసరం అంటున్నాయి. ఒక వర్గాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకుని, మిగిలిన వర్గాలను ఉపేక్షించడం ప్రజాస్వామ్యానికి క్షీణతగా భావించాలి. సమానత్వం అనే భావన న్యాయవ్యవస్థలో మాత్రమే కాదు, ప్రతిష్ఠాత్మక పాలనా వ్యవస్థలోనూ ఉండాలి. ఇలాగే వర్గ పక్షపాతం కొనసాగితే ప్రజలు రాజకీయాల పైనే విశ్వాసం కోల్పోతారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు పెనుహాని అని పలువురు మేధావులు హెచ్చరిస్తున్నారు. నిపక్షపాత చర్యలు కొనసాగితే ప్రజలే తిరగబడతారని చెబుతున్నారు.

**సామాజిక వేత్తల హెచ్చరిక**

సామాజిక సమరసత కోసం పనిచేస్తున్న సంఘాలు తమ వాదనల్లో తేటతెల్లంగా చెబుతున్నప్పటికీ ఒక వర్గాన్ని టార్గెట్ చేస్తూ, ఇతరులను ఉపేక్షించడం అనేది వంచన. వర్గ వివక్షతో ఏర్పడే ఫలితాలు ప్రజల్లో విభజనను పెంచుతాయి. కమిషనర్ చర్యలపై సమీక్ష జరిగే వరకు ప్రజా సంఘాలు, వ్యాపార సంఘాలు నిరసనలు ప్రారంభించనున్నట్టు సమాచారం.

**పాలనలో నైతికత అవసరం**

పరిపాలనలో నైతికత అనేది అధికార స్థాయిని మించిన విలువ. ప్రజలను సమానంగా చూసే దృష్టి లేకుంటే, అధికార బలమే కాదు, ప్రజల విశ్వాసమూ కోల్పోవాలి. పొదిలిలో జరుగుతున్న దాడులు, చర్యలు, కమిషనర్ ప్రవర్తన పై అధికారుల సమాధానం అవసరం. లేకపోతే ఇది కేవలం పట్టణ రాజకీయమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా కూడా ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసే అంశంగా మారుతుంది. మరి కమీషనర్ ఎలా మసలుకుంటారో, ఉన్నతాధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎలా స్పందిస్తారోనని పొదిలి పట్టణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

**మున్సిపాల్టీ సిబ్బంది ఇళ్ళ పై దాడులు శూన్యం**

పొదిలి మున్సిపాల్టీలో దాదాపు 120 మంది వరకు వివిధ హెూదాల్లో పనులు చేస్తుంటారు. వారంతా దాదాపుగా పొదిలి పట్టణంలోనే నివాసం ఏర్పరుచుకుని జీవిస్తున్నారు. అయితే ఈ అక్రమ సాగర్ కుళాయిల తొలగింపులో తొలిగా మున్సిపాల్టీలో పని చేసే సిబ్బంది ఇళ్ళను తనిఖీ చేసి వారి ఇండ్లకు ఏమైనా సాగర్ అక్రమ కుళాయిలు ఉన్నాయా అని పరిశీలించి ఉన్న వాటిని తొలగించడమో లేక రూ.10,500 చెల్లించుకోవడమో చేసి సోషల్ మీడియా వేదిక తెలియజేస్తే ప్రజలందరూ హర్షించే వారు. కాని

# ప్లాస్టిక్ కవర్‌ల అరికట్టే పనిలో అధికారులు








(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 3)

కనిగిరి పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టే ఉద్దేశంతో మున్సిపల్ అధికారులు ప్రత్యేక రైడ్లు చేపట్టారు. ఆదివారం పట్టణంలోని కొట్లబజారు, ఎంఎస్ఆర్ రోడ్డు, తీగలగొంది తదితరు ప్రాంతాల్లో ప్లాస్టిక్ కవర్ల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ పి. కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి పెను నష్టం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. మాంసం, కిరాణా మరియు కూరగాయల షాపు ల వద్ద తనిఖీ లు చేసి ఫైన్స్ వసూలు చేశామన్నారు. ఇంకో సారి చూస్తే లైసెన్స్ రద్దు చేసి షాపు మూయిస్తాము అని హెచ్చరిక జారీ చేశారు. పట్టణంలోని హెూల్సేల్, రిటైల్ షాపులపై ఆకస్మిక తనిఖీ నిర్వహించి, ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న యజమానులకు రూ.10,000 జరిమానా విధించారు. భవిష్యత్తులో మళ్ళీ ఇవి పునవృతమైతే షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కమీషనర్ వెంట మునిసిపల్ సిబ్బంది, శానిటరీ సెక్రటరీలు రమణారెడ్డి, నాగలక్ష్మి, నాగజ్యోతి, బాషా తదితరులు ఉన్నారు.

# వెలవెలబోతున్న బాపట్ల కళకళలాడుతున్న చీరాల

వెలుగొందుతున్న చీరాల తాజాగా పర్యాటక కేంద్రంగా కూడా భాసిల్లుతూ అభివృద్ధి సాధిస్తున్న తీరు అందరిని విస్మయ పరుస్తోంది. చీరాల పట్టణం వ్యాపార వాణిజ్యాలతో నిత్యం సందడిగా ఉంటుండగా బాపట్ల పట్టణం వ్యాపారాలు లేక గగ్గోలు పెడుతోంది. బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణలోని మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో ప్రతి కాంప్లెక్స్ లో సగం షాపులకు పైగా ఖాళీగా ఉన్నాయి. బాపట్లలో ప్రధాన రహదారి జిబిసి రోడ్డు, మరో ప్రధాన రహదారి ఏజీ కాలేజీ రోడ్డు పక్కన అనేక షాపుల ముందు టు లెట్ బోర్డు వేలాడుతోంది. పట్టణంలోని ఇస్లాంపేట, శిఖరం వారి వీధి, విజయలక్ష్మి పురం, పటేల్ నగర్, శ్రీనివాస నగర్ వివేకానంద కాలనీ వంటి అనేక ముఖ్యమైన నివాస ప్రాంతాలలో అనేక ఇళ్ళు టులెట్ బోర్డుతో దర్శనమిస్తున్నాయి. గత 3 ఏళ్లుగా బాపట్ల జిల్లా కేంద్రంగా అత్యంత ఆకర్షణగా ఉన్న బాపట్ల పట్టణం ఇప్పుడు ఆకర్షణ కోల్పోయి వెలవెలబోతున్నది. బాపట్లలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైపోయి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చీరాల పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఓడరేవు రోడ్డు, రామాపురం రోడ్డు, కఠారి వారి పాలెం రోడ్డు ఇలా బీచ్ లకి వెళ్లే రోడ్లన్నీ రియల్ ఎస్టేట్ వెంచర్లతో నిత్యం లావాదేవీలు జరుగుతున్నాయి. పర్యాటక రంగంలో విస్తృతమవుతున్న అవకాశాలకు చీరాల కేంద్ర బిందువుగా మారి, ఈ రంగంలో వ్యాపార వాణిజ్యాలకు అనువుగా మారి, బాపట్ల కి మొండి చెయ్యి చూపుతోంది. తాజాగా బాపట్ల పురపాలక సంఘం, బావుడ ఆధ్వర్యంలో చేపడుతున్న లే అవుట్ రెగ్యులైజేషన్ పథకం అమలుతోనైనా కొంత మార్పు వస్తుందేమోనని రియల్ ఎస్టేట్ వ్యాపారులు భావిస్తున్నారు. మరోవైపు జిల్లా కేంద్రం అనే భావనతో బాపట్ల పురపాలక సంఘం తో సహా ప్రైవేటు భవన యజమానులు అద్దెలు అమాంతంగా పెంచేయడంతో వ్యాపారస్తులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ పెద్దలు ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, కలెక్టర్ వెంకట మురళి ఈ పరిస్థితులను లోతైన అధ్యయనం చేసి తదుపరి చర్యలు తీసుకోకుంటే బాపట్లకి తిరోగమన బాట తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.













# కిడ్నీ బాధితుడికి స్నేహితుల ఆర్థిక సాయం

జులై 27వ తేదీన గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అందులో మా మిత్రులలో ఎవరికైనా అనారోగ్యపరమైన సమస్యలున్న లేక ఆర్థిక సమస్యలున్న వాటిని పరిశీలించి వారికి మా మిత్రులకు తోచినంత సహాయం అందించవలెనని దూర ప్రాంతంలో నివసించుచున్న ఎం అమానుల్లా బేగ్, సుబ్రహ్మణ్యం, కే కాశిరెడ్డి, తదితరులు నిర్ణయించారు. అందులో భాగంగా స్నేహితుల దినోత్సవం సందర్భంగా మా మిత్రుడు సన్నెపోగు జార్జి భార్యకి షుగరు, బిపి, కిడ్నీ బాధిత అనారోగ్యమునకు కావల్సిన వైద్య ఖర్చులకు గాను రూ.10,000లు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులు పి రామ సుబ్బయ్య, యక్కలి భాగ్యారావు, జ్యోతి ప్రసాదరావు, సూరె వెంకటస్వామి, బంటు రవికుమార్, జ్యోతి సీతమ్మ, ఖాసీం, తుమ్మలపల్లి కోట సుబ్బారావు, తాళ్లపల్లి శ్రీనివాసరావు, షేక్ అతహర్ భాష, జార్జి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం....ప్రజా ప్రభుత్వం...!

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

ఐదు సంవత్సరాల వైసిపి విధ్వంసమైన పాలన చూసి ప్రజలు చెప్పుతో కొట్టినట్టు 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా బుద్ధి రాలేదా అని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ వైకాపా నేతలపై ధ్వజమెత్తారు. 75 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎర్రటి ఎండలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించి పొలం గట్టున రైతులతో మాట్లాడితే వైకాపా జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డికి సినిమా సెట్టింగ్ లా కనిపించిందా అంటూ మండిపడ్డారు. ఒంగోలులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైకాపా తీరుపై నూకసాని నిప్పులు చెరిగారు. ప్రతి రైతుకు మేలు చేసే విధంగా పంట పెట్టుబడి సాయం కింద 20వేలు ఇచ్చే విధంగా ఎన్నికలలో హామీ ఇవ్వడం జరిగిందని దానిలో భాగంగా ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు దర్శి నియోజకవర్గం దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలోని రైతుల సమక్షంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు మేలు చేసే విధంగా 46లక్షల 85వేల 838 రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరిగింది. కానీ జిల్లా వైసీపీ నాయకులు దానిని అభినందించాల్సింది పోయి సినిమా సిట్టింగ్ లా ఉందని అనడం చౌకుబారు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. సూపర్–6 హామీలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వస్తున్నారు. వృద్ధులకు 4000 పెన్షన్, సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇలా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్న కూటమి ప్రభుత్వ పాలన చూసి వైసీపీ నాయకులకు భయం పట్టుకుందని అందుకనే చౌక బారు రాజకీయాలు చేస్తున్నారు అని నూకసాని అన్నారు. బూచేపల్లి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు, నోటికి ఏది వస్తే అది మాట్లాడితే గుణపాఠం చెప్పి తీరుతామని హెచ్చరించారు. మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచితే మా సమర్థవంతమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ట్రీమ్ లైన్ చేస్తూ సూపర్–6 పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. జగన్ వీధి రౌడీలా వ్యవహరించి తన పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రయత్నం చేస్తున్నారని అలా చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని హెచ్చరించారు. ఇకనైనా వైసీపీ నాయకులు విద్వేష రాజకీయాలను మానుకొని జిల్లా అభివృద్ధి కోసం సలహాలు సూచనలు తెలియజేసి పాటుపడాలని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ హితువు పలికారు.

# ప్రజల పై పాలకులు మోపే భారాల నుంచి ప్రజల్ని విముక్తి చేయాలి

## ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి
## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి పిలుపు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)**

ప్రజలపై భారాలు మోపే పాలకవర్గాల నుంచి ప్రజల్ని విముక్తి చేయడానికి ప్రజా పోరాటాల ఉధృతం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు స్థానిక సుందరయ్య భవన్‌లో ఆ పార్టీ జిల్లా విస్తృత సమావేశం లో ఆమె పాల్గొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్ తో కలసి మాట్లాడుతూ అటు దేశంలోను, ఇటు రాష్ట్రంలో హిందూత్వ పేరుతూ పాలకులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రజల సంపదను కార్పొరేట్ కంపెనీలు లూటి చేసేందుకు వీలు కల్పిస్తున్నట్లు మండిపడ్డారు. ఇందులో భాగంగానే కార్పొరేట్ కంపెనీలకు అత్యంత విలువైన వ్యవసాయ భూములు అప్పనంగా కట్ట బెడుతున్నట్లు ధ్వజమెత్తారు. మరో వైపు రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి అత్యంత దయానీయంగా మారిందన్నారు. రైతులను ఆదుకుంటానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు దర్శి పంటపొలాల్లో మీటింగ్ పెట్టి కేవలం రూ 5000 అకౌంట్ల లో వేస్తే సమస్య తీరుతుందా అని ప్రశ్నించారు? రూ 1000 కోట్లు కేటాయించి వర్జినియా, బర్లీ పొగాకు కొనుగోలు చేయమని గగ్గోలు పెడుతుంటే, దీనిపై ఎటువంటి ప్రకటన చేయని ముఖ్యమంత్రి ఎన్ని అభద్దాలు చెప్పి నమ్మిస్తారు అని ప్రశ్నించారు. రూ లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో రాష్ట్రానికే వెన్నెముక గా భావించే రైతులకు రూ 1000 కోట్లు కేటాయించలేరా అని ప్రశ్నించారు. రైతులను ఆదుకోలేని ముఖ్యమంత్రి రూ లక్ష కోట్ల తో బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేయగలడా అన్న సందేహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా లో అమరారాజా కంపెనీ జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో, చిన్న, చితక ఫ్యాక్టరీలు మూతపడి మామిడికాయ ధరలు పడిపోయాయి. కనీసం కూలి కూడా దక్కని పరిస్థితుల్లో మామిడి రైతుకు రూ 100 కోట్లు కేటాయించి కొనుగోలు చేయమని కోరినా ముఖ్యమంత్రికి చెవికి ఎక్కలేదని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉండగా, మరో వైపు నిత్యావసర ధరలను నియంత్రించక పోవడం, టోల్ ధరలు అదుపు చేయకపోవడం వంటి పరిణామాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఈ పాటికే ట్రూ అప్ చార్జీలు, సర్ చార్జీలు వంటి విద్యుత్ భారాలు ప్రజల్ని ఇక్కట్లకు గురిచేస్తుంటే, స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని ప్రచారం చేపట్టిన ప్రభుత్వ నేతలు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తూ ప్రజల్ని దగా చేస్తున్నట్లు దుయ్యబట్టారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే అమృత్ నిధులు వస్తాయని ప్రజల్ని మభ్యపెట్టి, అమృతం పాలకులు సేవించి హాలాహలం ప్రజలచే తాగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదాని వంటి కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చే ప్రభుత్వ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజావేదికల ద్వారా ప్రజలను చైతన్య పరచి విద్యుత్ భారాల నుంచి ప్రజలను విముక్తులను చేయవలసిన భాధ్యత నాయకత్వం పై ఉందన్నారు. ఇదిలా ఉండగా ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నం సాగిస్తున్నట్లు వివరించారు. స్వతహాగా ఉపముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ చరిత్రను వక్రీకరించి మైనారిటీల మనోభావాలు దెబ్బతీసే రీతిలో సినిమా విడుదల చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగంలో కీలక పదవుల్లో ఉన్న వ్యక్తులే సనాతన ధర్మం పేరున విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు స్వస్తి చెప్పాలని హితవు పలికారు. ఇటువంటి చర్యల వల్ల ఏడాది తిరక్కుండానే కూటమి ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వచ్చినట్లు పేర్కొన్నారు. కాగా భారత దేశంలో మోడీ ప్రభుత్వం హిందుత్వ పేరుతో కార్పొరేట్ కంపెనీలకు, సామ్రాజ్య వాదుల ప్రయోజనాలు కాపాడే రీతిలో వ్యవహరిస్తున్నట్లు దుయ్య బట్టారు. మరో వైపు ఫెడరల్ స్ఫూర్తి కి భగ్నం కలిగిస్తున్నట్లు మోడీ చర్యలను తూర్పర పట్టారు. ప్రజల్లో ప్రాంతాలు, మతాలు,పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలు చేపడుతున్నట్లు ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికలు మొదలు బీహార్ ఎన్నికలు వరకు' ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితా' పేరుతో ఎన్నికల ప్రక్రియను తమకు అనుకూలంగా మార్చుతున్నట్లు దుయ్యబట్టారు. దీనికి ఎన్నికల కమిషన్ మొదలు అన్ని సంస్థ లను తన గుప్పిట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. సామ్రాజ్యవాద శక్తులతో ఇదే రీతిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ట్రంప్ గెలిస్తే తాను గెలచినట్లు, తాను గెలిస్తే ట్రంప్ గెలిచినట్లు ప్రచారం సాగించిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారత దేశం పై ట్రంప్ జోక్యం పెంచే రీతిలో మోడీ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య వ్యవస్థకే గొడ్డలిపెట్టు వంటిదని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడు కోవలసిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో తొలుత తొలితరం మార్క్సిస్టు ఉద్యమ నిర్మాతల్లో చివరి వారు వి ఎస్ అచ్యుతానందన్, బెంగాల్ పార్లమెంట్ మాజీ సభ్యులు నేపాల్ భట్టాచార్య తదితరులకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు సంతాపతీర్మానం ప్రవేశపెట్టారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, జి వి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, జిల్లా కమిటి సభ్యులు, మండల, పట్టణ కమిటీ సభ్యులతో పాటు జిల్లా లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితా ప్రక్రియ ను ఉపసంహరించాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసే ' ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితా' రూపొందించే ప్రక్రియను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె బాబు పేర్కొన్నారు.ఆదివారం సుందరయ్య భవన్ జరిగిన పార్టీ విస్తృత సమావేశంలో మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితా పేరుతో ఓట్లు తొలగించే చర్యలు చేపట్టారని, ఈ ప్రక్రియను నిలువరించేందుకు ఆగస్టు 8న జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని తీర్మానం ప్రవేశపెట్టారు. అదేవిధంగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలని, విద్యుత్ భారాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 5న విద్యుత్ భవన్ వద్ద ప్రజా సంఘాల ఐక్య వేదిక చేపట్టిన ధర్నాకు పార్టీ సంపూర్ణ మద్దత్తు ప్రకటిస్తున్నట్లు తీర్మానం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 3)**

రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం యర్రగొండపాలెం లోని శివాలయం కమ్యునిటి హాలులో యర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాల అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అగ్రిగోల్డ్ బాధితుల అండ్ ఏజెంట్ సెల్ అసోసియేషన్ యర్రగొండపాలెం అధ్యక్షులు జివెల్ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రెండు నియోజకవర్గాల్లో కంపెనీకి వేలాది ఎకరాల భూములు ఉన్నాయి. ఆ భూములు అగ్రిగోల్డ్ యాజమాన్య డైరెక్టర్ల పేర్ల మీద నమోదు కాబడి ఉన్నాయి. అవ్వా కుటుంబ సభ్యుల పేర్లు మీద భూములు ఎక్కువ ఉన్నాయి. అవ్వావెంకట రామారావు చైర్మన్ గా వారి సోదరులు 8 రాష్ట్రాలలోని 32 లక్షల మందిని నిలువుగా ముంచేశారన్నారు. గత నెల 27వ తేదీన ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న నాలుగు ఆస్తులని మేము మరొకటి గ్యారెంటీగా పెడతామని మా భూములు మాకు ఇస్తే మేము అమ్ముకొని మరోసారి బాగుపడతామని కోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్నారని ఆయన అన్నారు. కోర్టు పేరుతో యాజమాన్యం తమ తప్పుడు పద్ధతుల్ని అటు ప్రభుత్వాన్ని, ఇటు బాధితులని మోసం చేసి ఆస్తులను కొల్లగొట్టడానికి ఇప్పటికి కూడా అదే బర్రిలో ఉన్నారని అన్నారు. యాజమాన్యం ఆస్తులను కొల్లగొడితే బాధితులు ఆశించినది జరగదు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి పరిష్కారం చేస్తామని చెప్పినా న్యాయంగా జరగదు అని అన్నారు. అవసరమైతే ప్రభుత్వం మీద సానుకూలమైన ఒత్తిడి ఏ మోతాదులో తీసుకురావడానికి అయినా మేము బాధితులు పక్షాన సిద్ధంగా ఉన్నామని అన్నారు. బాధితులు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల దగ్గరికి వెళ్లి మీ సమస్యలను చెప్పండి. ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గాల పర్యటనకు వచ్చినప్పుడు ఈ విషయం చెప్తే వారు ఆలోచించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఏదైనా అనేక ప్రభుత్వ స్థాయి సమస్యలను పరిష్కరించి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆస్తులు ఉండి కూడా బాధితులు చనిపోయే పరిస్థితి కొనసాగటం సరైనది కాదన్నారు. ముఖ్యమంత్రి ఒక గంట అగ్రిగోల్డ్ బాధితుల సమస్యపై దృష్టి పెట్టాలని కోరారు. అగ్రిగోల్డ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం మా పోరాటాలకు ముందుకు వచ్చి కమిటీలు వేసి ఆస్తులను వెరిఫికేషన్ చేస్తుంది. ఆస్తులు వెరిఫికేషన్ చేసినంతమాత్రాన ఈ సమస్యకు పరిష్కారం దొరకదు అన్నారు. యాజమాన్యం ఇప్పటికి కూడా బ్యాంకులో సూర్యుటి పెట్టి ఆస్తులను కొట్టేయాలని చూస్తుందని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెవివి ప్రసాద్ మాట్లాడుతూ ఒక్కరోజైనా ఒక్కసారైనా కమ్యూనిస్టుగా బతుకు నేత్రమా అన్నారు. ప్రజల కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సీపీఐ అన్నారు. ఏ ఒక్క పార్టీ అయినా మీ గురించి ఆలోచన చేస్తుందా అన్నారు. ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ బాధితుల అసోసియేషన్ గుంటూరు జిల్లా కార్యదర్శి అగస్టిన్, అగ్రిగోల్డ్ యూనియన్ నాయకులు పి.రామయ్య, జి.వెంకట సుబ్బయ్య, పిచ్చయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాధం, తదితరులు పాల్గొన్నారు.




# సామాజిక సేవల పెంపుకు ప్రభుత్వ సంస్థల కార్యకలాపాల పై మాగుంట ప్రశ్న



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)**

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో కార్పోరేట్ సామాజిక బాధ్యత, సేవల పెంపుకు ప్రభుత్వ రంగ సంస్థల కంపెనీల కార్యకలాపాలు, ప్రాజెక్టులు, గత 5 సంవత్సరంలో కేటాయించిన నిధులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ సహాయక మంత్రి, సురేష్ గోపి సమాధానమిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలు-కంపెనీలు లాభాలనే కాకుండా సామాజిక, పర్యావరణ, దాతృత్వ, నైతిక, ఆర్థిక రంగాలకు సంబంధించి సుస్థిరత సాధనకు కార్యకలాపాలు, ప్రాజెక్టులు తప్పక నిర్వహించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరియు ప్రకాశం జిల్లాలో పలు ప్రభుత్వ రంగ సంస్థలు ఆరోగ్యం, విద్యుత్, విద్య, ఇండ్లు, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, మహిళాభివృద్ధి, పర్యావరణ, వృద్ధులు, మత్యకార తదితర సంఘాలకు మరియు వికలాంగులకు సంబంధించి సుస్థిరతను సాధించుటకు పలు కార్యకలాపాలు, ప్రాజెక్టులు చేపట్టునని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల పాలకమండళ్ళు వాటి నిర్వహణకు అధికారాలు కలిగివుంటాయని, సదరు సంస్థలు స్వయంగా కాని లేక ఎంపిక చేయబడిన ఏజన్సీల ద్వారా గాని నిర్వహిస్తాయని తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పోరేషన్, హిందుస్తాన్ పెట్రోలియం కార్పోరేషన్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, స్వచ్ భారత్ స్వచ్ విద్యాలయ అభయాన్ సంస్థ, ఇండో జర్మన్ ఇన్స్టిట్యూట్, ఏపి న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ అభివృద్ధి కార్పోరేషన్, ఏపిఎస్ స్కిల్ అభివృద్ధి కార్పోరేషన్, హిందుస్తాన్ ప్రిఫాబ్ లిమిటెడ్, ప్రభుత్వ పాఠశాలలు, సోలార్ పీవీ ఎనేర్జీ, ఎపి హౌసింగ్ కార్పొరేషన్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీలు అనేక కార్యకలాపాలు, ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను, ప్రకాశం జిల్లాలోను అమలు చేస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు.

# అమ్మ పాలు అమృతం




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 3)**

మండల కేంద్రమైన పొన్నలూరులో ఆదివారం తల్లిపాలు వారోత్సవాలు భాగంగా కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు మధురవాణి, గౌస్య గృహ సందర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు సంజీవనిల పనిచేస్తాయని. కేవలం చిన్నారి ఎదుగుదలకే కాకుండా రోగనిరోధక శక్తి పెంపొందేందుకు అవి ఎంతో దోహదపడతాయి. ప్రస్తుత రోజుల్లో కొందరు తల్లిపాలు ఇచ్చేందుకు తిలోదకాలిస్తున్నారు. ఈ ధోరణితో కలిగే దుష్ప్రభావాలు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను పసిగట్టలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిడ్డల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పరందామన్‌కి సూర్య శ్రీ ట్రస్ట్ ఘన నివాళులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)**

సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్టు సభ్యురాలు కోగంటి కళ్యాణి భర్త పరందామన్ ఇటీవల అనారోగ్యంతో అమెరికాలో మరణించారు. పరందామన్ సంతాప సభ ఒంగోలు కర్నూల్ రోడ్ లోని సూర్యశ్రీ ట్రస్టు కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ కోగంటి కళ్యాణి మన సూర్య శ్రీ ట్రస్టుకు ఎంతోమంది నిస్సయిలైన పేదలకు ఆర్థికంగా సహకారం అందించారు అని తెలిపారు. ట్రస్టు సెక్రెటరీ సర్దార్ భాష మాట్లాడుతూ కళ్యాణి పరందామన్ దంపతులు ట్రస్ట్ తరపున ఏ సాయం కావాలన్నా ఆర్థికంగా సాయపడ్డారని అటువంటి వారి కుటుంబంలో పరందామన్ గారు అనారోగ్యంతో మరణించడం బాధాకర విషయం కళ్యాణి మేడంకు మేము ఎప్పుడు అండగా ఉంటామని వారికి మా ట్రస్టు తరుపున సంతాపాన్ని సానుభూతిని తెలుపుతున్నామని అన్నారు. ఈ సంతాప సభలో మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు ట్రస్ట్ గౌరవ సభ్యులు మండవ సుబ్బారావు ట్రస్ట్ చైర్ పర్సన్ షేక్ షహనాజ్ నేరెళ్ల శ్రీనివాసరావు జనసేవ శ్రీనివాసరావు రాయపాటి రవి. చిలుకూరి ఆదిలక్ష్మి ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com


6 | 04.08.25
సోమవారం

# పేకాట రాయుళ్ల అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 3)
ఈ నెల 2న అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో కొండపి మండలంలోని చిన్నకల్లగుంట గ్రామంలోని శివారులో ఉన్న పొలాలలో పేకాట ఆడుతున్న వారిని కొండపి ఎస్ఐ బి ప్రేమ్ కుమార్ తన సిబ్బందితో కలసి వారి పై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న రూ.16,831లని స్వాధీనపరుచుకొని వారిని, నగదును కోర్టులో హాజరుపరిచారు.

# నూతన వస్త్ర బహూకరణ వేడుకల్లో పాల్గొన్న దామచర్ల సత్య



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 3)
మండలంలోని ముప్పవరం గ్రామం నందు బొడ్డపాటి శ్రీనివాసరావు, రజినిల కుమారులు లోకేష్ చౌదరి, ఘనశ్యామ్‌ల నూతనవస్త్ర బహుకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆశీర్వదించారు. ఈ వేడుకలలో కొండపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల గొంతులను అణచివేసే కుట్రలను వ్యతిరేకించండి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ కన్నుసన్నల్లో పాఠశాల విద్యా మండలి ఆగస్టు ఒకటో తారీఖున జారీ చేసిన విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలను, ఇతర వ్యక్తులను పాఠశాలల్లోకి రానివ్వకుండా జారీ చేసిన జీవోని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు కొన్ని దశాబ్దాలుగా విద్యార్థుల హక్కుల కోసం, ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణ కోసం అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించింది అన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో అనేక పాలక పార్టీలు అధికారం కోసం అనేక కుయుక్తులు పడుతుందన్నారు. అధికారంలో ఏ పార్టీలు ఉన్న నిస్వార్థంగా విద్యార్థుల హక్కులుకోసం నిలబడేది విద్యార్థి సంఘాలు మాత్రమేనని తెలియజేశారు. గత ప్రభుత్వమైనా, నేడు అధికారం లో ఉన్న ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు విధానాలకు లోబడి, మొత్తం ప్రాథమిక విద్యావ్యవస్థ నుంచి ఉన్నత విద్యా వ్యవస్థకు ధ్వంసం చేస్తూ ఉంటే విద్యార్థి సంఘాలు చూస్తూ ఊరుకోవని, అటువంటివారిని నియంత్రించాలని ఈ జీవోలని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు బలహీన పడటానికి పాలక పార్టీలు ఏ విధంగా దోహదపడ్డాయో బహిరంగ విచారణకు సిద్ధమన్నారు.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు దమ్ముంటే విద్యార్థి సంఘాలతో చర్చలు జరపాలని, వారి అభిప్రాయాలని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి దోహదపడాలని పిలుపు మరోవైపు రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ, విద్యార్థుల దగ్గర్నుంచి వారి రక్తాన్ని ఫీజుల రూపంలో తాగుతున్న, ఈ ప్రభుత్వానికి కనపడటం లేదా అని ప్రశ్నించారు? ఒక చైతన్య, నారాయణ విద్యాసంస్థలే పుస్తకాలు, యూనిఫారం, షూ, టై, బెల్టుల రూపంలో వేలాది కోట్ల రూపాయలు వసూలు చేస్తున్న ఈ ప్రభుత్వాలు కళ్ళకు గుడ్డకట్టుకున్నాయా ప్రశ్నించారు.. కనుక గత ప్రభుత్వం కూడా విద్యార్థి సంఘాలమీద అనేక రూపాలలో అక్రమ కేసులు బనాయించి జైళ్ల పాలు చేసిందన్నారు.. ఇప్పుడు అధికారానికి దూరమై ప్రతిపక్షంలో కూర్చున్నారని, ఈ కూటమి ప్రభుత్వం కూడా ఇటువంటి విధానాల్ని మానుకోకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థులు, ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం

## విద్యార్థి హక్కులను కాపాడేది విద్యార్థి సంఘాలే
## ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే
## రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరిక
## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు
## ఒంగోలు అంబేద్కర్ సర్కిల్ నందు పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని
## నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులను దగ్ధం చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)
విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు జీ. వలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సాయికుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. నాగభూషణం తీవ్రంగా ఖండించారు. ఒంగోలు అంబేద్కర్ సర్కిల్లో పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులను ఏఐఎస్ఎఫ్ నాయకులు. దగ్ధం చేశారు ఈ సందర్భంగా జి. వలరాజు మాట్లాడుతూ, "విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులవేనని శ్రీ చైతన్య నారాయణ భాష్యం ఈ పాఠశాలల ఫీజుల దోపిడీని పుస్తకాలను అధిక ధరలు అమ్మకోవడానికీ, విద్యను వ్యాపారం చేసుకోవడానికి వారు మేలుకోసమే ఉత్తర్వులని అన్నారు. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని నాసర్ జీ పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు. ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. "విద్యార్థి సంఘాలను అణచివేయడమే లక్ష్యంగా ఉన్న ఈ ఉత్తర్వులు ఆమోదయోగ్యమయ్యే ప్రకారం లేవని. అన్ని ప్రజాస్వామ్యవాద శక్తులు ఈ దుర్నీతికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ రాష్ట్ర సమితి సభ్యులు సాధిక్, బాబు, తేజ,చంద్ర,అరుణ్, గణేష్, రాము, తాహిద్, శ్రావణి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టిఎఫ్ఐ జెండా ఆవిష్కరణ చేసిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై




(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 3)
యుటిఎఫ్ పొదిలి డివిజన్ ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటలకు జిల్లా కార్యదర్శి పి బాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఎస్ టి ఎఫ్ఐ ఫ్లాగ్ డే సందర్భంగా ఎస్‌టిఎఫ్ఐ జెండాను యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 8, 9, 10 తేదీలలో కలకత్తా నగరంలో 9వ ట్రై వార్షిక మహాసభలు జరుగుతాయని అందులో భాగంగా రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అన్ని జిల్లా, డివిజన్ కేంద్రాల్లో ఎస్ టి ఎఫ్ ఐ జెండాను ఆవిష్కరించామని తెలిపారు. అయితే కలకత్తా నగరంలో జరిగే 9వ ఆల్ ఇండియా ట్రైనియల్ కాన్ఫరెన్స్ లో ప్రొటెక్ట్ పబ్లిక్ ఎడ్యుకేషన్ ఫర్ ఇంక్లూజివ్ డెవలప్మెంట్ మరియు ప్రొటెక్ట్ కాన్స్టిట్యూషన్ ఫర్ హెల్తీ డెమొక్రసీ మొదలగు అంశాల మీద చర్చిస్తారని అన్నారు. నేడు మన రాష్ట్రంలో పబ్లిక్ ఎడ్యుకేషన్ ను ప్రైవేట్ ఎడ్యుకేషన్ గా మార్చడంతో పాటు ఉన్నత విద్యను ధనవంతుల కుఅందే విధంగా చట్టాలు తీసుకుని వస్తున్నారని అన్నారు అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను పబ్లిక్ సెక్టార్ కింద తీసుకొని కామన్ స్కూల్ సిస్టంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. అదేవిధంగా రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులు, మౌలిక సూత్రాలు కాజేస్తూ ప్రపంచ బ్యాంకుతో సాల్ట్ ఒప్పందం కుదుర్చుకొని కార్పొరేట్ శక్తులకు ప్రాథమిక, ఉన్నత విద్యను అప్పజెప్పి ప్రైవేటీకన చేస్తున్నాయని దీన్ని యుటిఎఫ్ సంఘం గా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. 2000 3 డీఎస్సీ వారికి మెమో నెంబర్ 57ను అమలు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని పిఆర్‌సి కమిషన్ను వేసి 30 శాతం అయ్యారు ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసినారు పై కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.బుజ్జిబాబు, పొదిలి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ సత్యనారాయణ రెడ్డి, పాలడుగు వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే నాసర్ మహమ్మద్, ఎస్ కామేశ్వరరావు, సీనియర్ కామ్రేడ్స్ తోట శ్రీనివాసులు, సయ్యద్ జాఫర్ హుస్సేన్, మాచవరపువిజయ గోపాల్, వెన్నెల మల్లికార్జునరావు, పి శ్రీనివాసులురెడ్డి, సింగంపల్లి సుబ్బారావు, జిసిఎస్ ఓబుల్‌రెడ్డి, సిహెచ్ రవీంద్ర, షేక్ ఖాసింసా, దేవిరెడ్డి నారాయణరెడ్డి, దొరిసాల రామాంజనేయులు, పి ఆంజనేయ చౌదరి, చేజర్ల శేషారావు, గంట ఆంజనేయులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అలాగాయపాలెంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 3)
ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ అలగాయపాలెం గ్రామంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం అలగాయపాలెం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం పనుల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. తల్లికి వందనం, దీపం–2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేసి మీకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కోమట్ల వెంకట్రావు, పెల్లేటి శీను, గుమ్మడి శీను, కోమట్ల శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఏబీఎం జూనియర్ కాలేజ్ వాకింగ్ ట్రాక్ వద్ద ఉచిత వైద్య శిబిరం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

ప్రతి నెల మొదటి ఆదివారం ఒంగోలులోని వాకర్స్ యొక్క ఆరోగ్య సంరక్షణలో భాగంగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఏబీఎం జూనియర్ కాలేజ్ వాకింగ్ ట్రాక్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య వైద్య శిబిరంలో సుమారు 220 మందికి ఉచితంగా బిపి ,షుగర్, హెచ్ బి, ఈసీజీ , పల్స్ఆక్సి మీటర్ పరీక్షలు , పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా నిర్వహించి, ప్రముఖ ఎముకలు ,కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణచే తగిన వైద్య సలహాలు, సూచనలు అందజేయడం జరిగింది. డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ సంపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ రోజూ పది వేల అడుగులు నడవాలని సూచించారు. అలాగే , ఆహార సమతుల్యత ఎలా పాటించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు 45 నిమిషాలు వ్యాయామం చేయడం వలన శారీరకంగా , మానసికంగా ఆరోగ్యకరంగా ఉండవచ్చని,వ్యాయామం ఎక్కువగా కండరాలను, రక్త ప్రసరణ వ్యవస్థను మెరుగు పరచడానికి, అధిక బరువు తగ్గించుకోవడానికి, మానసిక ఉల్లాసం పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని అలాగే క్రమం తప్పకుండా చేసే వ్యాయామం వలన మన శరీరపు వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుందని, గుండెకు సంబంధించిన వ్యాధులు, స్థూలకాయం, మధుమేహం వంటి వ్యాధులు రాకుండా నిరోధిస్తుందని తెలియజేశారు. ప్రతినెల మొదటి గురువారం శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అన్ని మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలకు ఉచితంగా ఓపి, బిపి షుగర్, ఈసీజీ, థైరాయిడ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు స్కానింగ్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్ష, యూరిక్ ఆసిడ్, పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా చేయబడుతుందని తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. డాక్టర్ వంశీకృష్ణ సమాజానికి చేసే వైద్య సేవలను ఒంగోలులోని కొంతమంది ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కొప్పోలు సామిత్ర పల్లవ్, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, రజనీకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా అభివృద్ధి పై ఎలాంటి ప్రకటన చేయని చంద్రబాబు

## రైతు సుఖీభవ....కాదు రైతు సోకోభవ..!
## కోతలు, వాతలతో సరిపెట్టిన రైతు భరోసా
## రంగస్థలం సినిమా సెట్టింగ్‌ను తలపించిన బాబు భరోసా కార్యక్రమం
## ఏపీసీసీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 3)

రైతుల్లో భరోసా నింపని చంద్రబాబు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ప్రారంభ కార్యక్రమనీ,రంగస్థలం సినిమా సెట్టింగ్ ని ఈ కార్యక్రమం తలపించి నదని,76 లక్షల మంది రైతులకు బ్యాంకు ఎకౌంట్లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్.నిధులు జమ చేస్తామని వాతలు, కోతలతో కేవలం 46 లక్షల మందికి మాత్రమే! రైతు భరోసా కల్పి ంచడం. రైతుల్ని మోసిగించడమే! నని ,ఒక్క ప్రకాశం జిల్లాలోని 5 లక్షల మంది పైగా చిన్న , సన్నకారు రైతులు ఉండగా కేవలం 2,65,317 రైతులకు రైతు భరోసా నిధులు జమ చేయడం సహేతుకం కాదనీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు పొదిలిలో అన్నారు. ఇది రైతుల సుఖీభవ! కాదు.. రైతుల శోకో!భవ! గా ఈ పథకానికి నామా కరణం చేస్తే మంచిదనీ ఆయన ఎద్దేవా చేశారు. పచ్చని పొలాల మధ్యలో సూర్య భగవానుడి భగభగ లతో వేసిన నులక మంచాలు విరిగి పోవడంతో రైతు సభ సమాప్తం అయిందని, రైతులు ఎదుర్కొంటు న్న సమస్యలను చంద్రబాబు ప్రస్తావించ కపోవడం సమంజసం కాదనీ సైదా అన్నారు. పొగాకు, మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక. రోడ్డు ఎక్కితే! దాని గురించి చంద్రబాబు ప్రస్తావించక పోవడం.చంద్రబాబుది ఏ పాటిరైతు భరోసా అని,ఇచ్చిన మాట నిలబెట్టు కున్నాము, రైతు అండగా ఉంటాం!అన్న చంద్రబాబు మాటలకు అర్థం లేదనీ సైదా తీవ్రంగా విమర్శించారు. ప్రకాశం జిల్లా అభివృద్ధిపై ఎలాంటి ప్రకటన చంద్రబాబు చేయలేదని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలైన మార్కాపురం జిల్లా విషయం కానీ, వెలుగొండ ప్రాజెక్టు భూ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గురించి ఉసెత్తక పోవడం వెలుగొండ ప్రాజెక్ట్ మొదటి దశను ఫిబ్రవరిలో పూర్తి చేస్తామని చంద్రబాబు మాట్లాడటం లో విశ్వాస నియత లేదనీ ఆయన అన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్ట పోయి న రైతులకి. నష్టపరిహారం చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు పూర్తిగా వైఫల్యం చెందాయని సైదా తీవ్రంగా విమర్శించారు.


# ఒంగోలు నగరంలో నూతన బాధ్యతలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) నెల్లూరు నగరశాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఏకెవికె డిగ్రీ కళాశాలలో ఏబీవీపీ నూతన ఒంగోలు కార్యవర్గాన్ని ప్రకాశం జిల్లా సంఘటన కార్యదర్శి జితేంద్ర ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పూర్వ నెల్లూరు విభాగ్ నలిశెట్టి రాజశేఖర్, ప్రకాశం జిల్లా కన్వీనర్ గురునాథ్ పాల్గొన్నారు. నెల్లూరు నగర కార్యదర్శిగా నరేంద్ర, సహాయ కార్యదర్శులుగా ఈశ్వర్‌రెడ్డి, శివ కోటయ్య, సిటీ హాస్టల్ కన్వీనర్ గా డి బ్రహ్మయ్య, నగర ఎస్ఎఫ్‌డీ కన్వైనర్‌గా కళ్యాణ్, నగర ఎస్ఎఫ్ఎస్ కన్వైనర్‌గా ప్రేమ్ కుమార్, సిటీ వైస్ ప్రెసిడెంట్‌గా త్రినాధ్, ఏడుకొండలు, నగర కార్యవర్గ సభ్యులుగా మనోహర్, కార్తీక్, ఆబిద్, నూతన బాధ్యతలు స్వీకరించిన విద్యార్థి పరిషత్ కార్యకర్తలకు పలువురు విద్యార్థి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.




# పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపీటీసీ అకుపాటి







(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 3)

పట్టణంలోని అంకాలమ్మ వీధి మిరపల్లి చెన్నకేశవ వివాహ మహెూత్సవ కార్యక్రమం, టౌన్ అనిల్ గార్డెన్స్ నందు దుద్దెల రాజేష్ వివాహ మహత్సవం , టౌన్ అంకలమ్మవీధి లక్కనబోయిన వెంకట సుప్రజ వివాహ వేడుకల్లో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ నీరుకట్టు రసూల్ , ఆవుల నారాయణ,ఇండ్ల నరసింహ రావు , మాజీ వార్డ్ మెంబెర్ నక్క తిరుపతయ్య , సర్వేయర్లు సాయి , మహేష్ తదితరులు పాల్గొన్నారు .

# డిఏ కోటయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే దివి శివరాం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 3)

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉలవపాడు మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు డి ఏ కోటయ్య మృతి చెందటం బాధాకరమని , కోటయ్య మృతితో తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే దివి శివరాం అన్నారు. డిఏ కోటయ్య మృతదేహానికి శివరాం పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కోటయ్య మృతదేహానికి నివాళులర్పించిన వారిలో ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొడపాటి సుధాకర్ , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , ఉలవపాడు ఎంపీటీసీ సభ్యురాలు యలమందమ్మ , రాళ్లపాడు పరిరక్షణ సమితి నాయకులు కాకుమాని మాధవ, ఆత్మకూరు మాజీ సర్పంచ్ రాములు, తెలుగుదేశం పార్టీ నాయకులు రాచగల్లు శివ, దార్ల మల్లికార్జున, కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎస్ కె బాజీ, వెలుగు మహిళా అధ్యక్షురాలు ధన్యాసి విమలమ్మ, బొడ్డు ప్రసాద్, కోటిలింగాల, వెలిచర్ల శ్రీను, అంచుపోగు వెంకటాద్రి, తదితరులు ఉన్నారు.

# గ్రానైట్ ఫ్యాక్టరీ కార్మికుల గొడవ బైక్ దగ్ధం, కేసు నమోదు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

ఒంగోలు పట్టణంలోని పాలకేంద్రం సమీపంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో సాయి స్టోన్ ఆర్టిస్ట్ గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేయుచున్న లూనరామ్ తండ్రి బాబూలాల్ వయస్సు 33 సంవత్సరాలు జోద్పూర్ రాజస్థాన్ రాష్ట్రం అను అతను మేస్త్రి అయినా గోవింద రామ్ తండ్రి మదన్ లాల్ రాజస్థాన్ రాష్ట్రం అను అతని యూనికాన్ మోటార్ సైకిల్ తీసుకొని పాలకేంద్రం దగ్గరకు రాగా బండిలో పెట్రోల్ అయిపోవడంతో రోడ్డు పక్కన పెట్టినాడు. లూన రామ్ తన స్నేహితుడైన చీమకుర్తి గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేయుచున్న అర్జున్‌కు ఫోన్ చేయగా పెట్రోల్ తీసుకుని వచ్చినాడు. పెట్రోల్ బాటిల్ ను బండి కవర్లో పెట్టి, అర్జున్ కిషోర్ లూనా రామ్ ముగ్గురు మద్యం సేవించి గొడవపడ్డారు. అర్జున్, కిషోర్ లు బండి కవర్లో ఉన్న పెట్రోల్ బాటిల్ తీసి నిప్పు పెట్టారు. బండి పూర్తిగా కాలిపోయింది. అర్జున్ కిషోర్ ఇద్దరూ కలిసి లూనా రామ్ ను కొట్టి సెల్ ఫోన్ లాక్కొని చీమకుర్తి వెళ్ళిపోయారు. తాలూకా పోలీస్‌లు కేసు నమోదు చేసి పెట్రోల్ పోసిన వాడిని పోలీసులు గుర్తించారు.

# పోరాటాలు చరిత్ర సీపీఐదే

## సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కెవివి ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 3)

వంద సంవత్సరాల పోరాటాలు చరిత్ర సీపీఐదేనని, ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ సీపీఐ అని, ఈ నెల 23 నుంచి 25 వరకు ఒంగోలులో జరగే సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జమీందారీ జాగీర్ దారి సంస్థానాలకు వ్యతిరేకంగా మహత్తర పోరాటాలు సీపీఐ నిర్వహించిందని, ప్రజల సామాజిక రాజకీయ ఆర్థిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటాలు నడిపిందన్నారు. బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, భూ సంస్కరణల అమలు ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కోసం ప్రభుత్వాలపై విజయం సాధించింది అన్నారు. కార్మికుల రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన సీపీఐ రాష్ట్ర మహాసభలో ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో జరగనున్నాయి. ఈ మహాసభల జయప్రదానికి ప్రతి కార్యకర్త పూనుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెవివి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సీపీఐ పలు పోరాటాలు నిర్వహించిందన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం సీపీఐ నిర్వహిస్తున్న పాత్ర ప్రజా ఆమోదం పొందింది అన్నారు. రామాయపట్నం ఓడరేవు నిమ్స్ దొనకొండ పారిశ్రామిక వాడల అభివృద్ధి కోసం గుండ్లకమ్మ పాలేరు ప్రాజెక్టుల కోసం కొత్తపట్నంలో పర్యాటక ప్రదేశంగా మార్చాలని, ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర మహాసభలలో చర్చించి రాజీలేని పోరాటాలకు సిద్ధం కానున్నామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, మండల కార్యదర్శ మన్నే సాంబశివరావు, దాసరి మల్లికార్జున, జి గురునాధం, నక్కా తిరుపతయ్య, పూర్ణకంటి తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గడిచిన రెండు నెలలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పండగ వాతావరణం తెచ్చిన కూటమి ప్రభుత్వం

## యాగంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 3)

గడిచిన రెండు నెలలుగా రాష్ట్రంలో పండుగ వాతావరణాన్ని కూటమి ప్రభుత్వం తెచ్చిందని మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000 ల ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికలకు ముందు నారా చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ 'అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్' పథకం కింద 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతగా రూ.3,174.43 కోట్లు జమ చేసింది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. రైతులు పొలం పనులు ప్రారంభిస్తున్న సమయంలో రైతులకు పెట్టుబడి ఇబ్బందులు లేకుండా కూటమి ప్రభుత్వ నగదు జమ చేయడం జరిగిందని వెల్లడించారు. రైతు సోదరులందరూ కూడా పంటను ఈ క్రాప్ బుకింగ్ తప్పకుండా చేపించుకోవాలని రైతు సోదరులని కోరారు. గత సంవత్సరం ఈ క్రాప్ బుకింగ్ చేసుకోకపోవడం వలన గత సంవత్సరం పండించిన కంది పంటని ప్రభుత్వం మార్కెట్ ధర కన్నా తక్కువగా 1500 తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వచ్చిందని అందువల్ల రైతులు నష్టం వస్తుంది కాబట్టి ప్రతి పంటని ఈ క్రాప్ బుకింగ్ కచ్చితంగా చేపించుకోవాల్సిందిగా యాగంటి రైతు సోదరులని కోరారు. రాష్ట్రము లో రైతులు మీద వున్నా నీటి పన్ను వడ్డీ కింద చెల్లించవలసిన 70 కోట్లు మాఫీ చేయటం జరిగిందని రైతుల పక్షపాతి మన చంద్రన్న అని వెల్లడించారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఎమ్మెల్యే అయిన తరవాత వెంటనే మేజర్, మైనర్ కాలవలో సాగునీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న పూడికను తీపించి రైతులను ఆదుకోవడం జరిగింది అని రైతులకు మేలు చేయటమే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లక్ష్యమని గుర్తు చేశారు. అలాగే గత 70 సంవత్సరాలుగా పల్నాడు,ప్రకాశం జిల్లాల ప్రజల ఎదురుచూస్తున్న చిరకాల కోరిక అయిన వరికపూడిశెల నిర్మాణానికి అడవి శాఖకి 14 కోట్ల 81 లక్షలు జమ చేయడం జరిగిందని మరియు ప్రాజెక్టుకు 350 కోట్లు వచ్చాయని జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృషి వల్ల వరికపూడిశెల ప్రాజెక్టు పనులు త్వరలో మొదలై 2029 కల్లా పూర్తి అవుతుందని లక్ష ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందని అని వెల్లడించారు. మాచర్ల నియోజకవర్గ లో అద్వానంగా వున్నా రోడ్ల మొత్తాన్ని ఆధునికరించి మరియు నూతన రోడ్లకు నిర్మిస్తూ భారీ ఎత్తున రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిధులు సాధిస్తూ మాచర్ల నియోజకవర్గం లో ప్రతి ఇంటికి కులాయి కోసం జలసిరి ప్రాజెక్టు ద్వారా 780 కోట్లు, తారు రోడ్ల కోసం 118 కోట్లు, తాళ్లపల్లి దగ్గర కేంద్ర విద్యాలయం కోసం 26 కోట్లు, ఇలా అన్ని రంగాలని అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు సేకరిస్తున్నారు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎన్ని కష్టాల్లో ఉన్నా, ఆ కష్టాలు మొత్తం చంద్రబాబు వరకే పరిమితం. ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుఖశాంతులతో ఉండేలా ఆ కష్టం ఆంధ్రప్రదేశ్ ప్రజల వరకు రాకుండా చూసుకునే బాధ్యత కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. అన్నదాత సుఖీభవ, దీపం, తల్లికి వందనం, అన్న క్యాంటీన్, పెన్షన్ల పెంపు, మత్స్యకారుల సేవ ఇలా అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తుంది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. ప్రతి రైతు ఇంటా సంతోషం వెల్లి విరిసేలా రెట్టింపు సంక్షేమం అందిస్తోంది సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం. గత పాలకుల కంటే రైతుకి అన్నదాత –సుఖీభవ కింద రూ.6,500 ఎక్కువ లబ్ధి చేకూరింది అని యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు. రైతులకు నిధులు, నీళ్లు, ఎరువులు, విత్తనాలు, యంత్ర పరికరాలు అందిస్తోంది కూటమి ప్రభుత్వం. పంటలకు మద్దతు ధర ఇస్తూ రైతన్నలకు అండగా ఉంటుంది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. రాష్ట్రంలో ఆడ బిడ్డలు అందరికి "స్త్రీ శక్తి" పేరుతో ఉచిత బస్సు ప్రయాణం చంద్రబాబు మాటిచ్చిన విధంగా ఈ నెల 15 నుంచి అమలు చూస్తుంది చంద్రన్న ప్రభుత్వం వెల్లడించారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలంటే నిజాయితీ, దమ్ము ఉండాలి అని పింఛన్ 1000 పెంచుతా అన్న హామీని నెరవేర్చడానికి జగన్ ఐదేళ్లు తీసుకున్నాడు. కానీ నారా చంద్రబాబు అధికారంలోకి వస్తూనే ఒకేసారి 1000 పెంచేశారు. తన మొదటి 5 సంతకాలతో పాటు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూడా ఏడాది కాలంలోనే దాదాపు నెరవేర్చింది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు.ఒకప్పుడు చంద్రబాబు కృషితో మైక్రోసాఫ్ట్ సంస్థ అమెరికా తర్వాత బయటి దేశాలలో తన మొదటి కార్యాలయాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే విధంగా లోకేష్ కృషితో గూగుల్ సంస్థ అమెరికా తర్వాత బయటి దేశాలలో తన అతిపెద్ద డేటా సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేస్తోంది అని నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాము అన్ని రంగాల్లో దూసుకెళుతుందని వెల్లడించారు. విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అని అన్ని వ్యవస్థలనూ సర్వ నాశనం చేసి,విలువలు మంటగలిపాడు జగన్ రెడ్డి అని వెల్లడించారు. యంగ్ విజనరీ లీడర్ నారా లోకేష్ నిర్మాణాత్మక నిర్ణయాలతో విలువలు కాపాడుతున్నారు అని వ్యవస్థలను బలోపేతం చేస్తున్నారు అని ఇప్పటికే ఆంధ్ర రాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు నారా లోకేష్ కల్పిస్తున్నారు. అని యాగంటి మల్లికార్జున రావు కొనియాడారు.

# ఆగమేఘాలమీద నిషేధాజ్ఞలు ఎందుకు?

## ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 3)

ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయ నాయకులకు ప్రవేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద నిషేధాజ్ఞలు విధించి జీవో జారీ చేయడం ఏమిటని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ ప్రశ్నించారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని జాతీయ స్థాయిలో ఆమ్ ఆద్మీ పార్టీ సర్క్యులర్ జారీ చెయ్యడం జరిగిందని,ఇందులో భాగంగా పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న లోపాలను గుర్తించి సరి చేయవలసిన బాధ్యత గల ప్రజాప్రతినిధులకు కూడా అవకాశం లేకుండా చేశారన్నారు. ఇల్లిల్లు తిరిగి మంచి ప్రభుత్వం అని చెప్తున్న కూటమి ప్రభుత్వం తమ విద్యా విధానాలను తామే వాలంటీర్ గా చూపించాల్సింది పోయి చూడాలనుకున్న వారిని రానివ్వొద్దంటు నిషేధాజ్ఞలు జారీ చేయడం ఎంతవరకు సమంజసమో పాఠశాలల డైరెక్టర్ విజయరామ రాజు తెలియజేయాలని కోరుతున్నామన్నారు.వాస్తవంగా విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో పిల్లల తల్లీ దండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారని అన్నారు.

త్రాగడానికి మంచినీటి సదుపాయం లేని పాఠశాలలు పశ్చిమ పల్నాడు ప్రాంతంలో చాలానే ఉన్నాయని,గత ప్రభుత్వ హయాం లో ఏర్పాటు చేయబడ్డ ఆర్ఓ వాటర్ ప్లాంట్లు పనిచెయ్యక మూలన పడివున్నాయని, అక్కడ నీటి అవసరాలు పాఠశాల సిబ్బందే చూసుకోవలసిన పరిస్థితి దాపురించిందన్నారు.ఎవరినీ పాఠశాల సందర్శనకు అనుమతించ కుండా నిరాకరించే శక్తి మీకున్నప్పుడు విద్యార్థుల హక్కుల పరిరక్షణతో పాటు వారికి సకల సౌకర్యాలు సమకూర్చే బాధ్యత కూడ మీపై ఉందన్న విషయం మర్చిపోకూడదని అన్నారు. పాఠశాల లోపల మీరు ఆంక్షలు విధించగలరేమో గానీ బయట మీవల్ల కానీ పనన్నది ఎంత నిజమో లోపలి విషయాలు ఎలాగైనా బయటకు తెలుస్తాయన్నది కూడ అంతే నిజమని అన్నారు.కనుక మీరు దాచాలనుకున్నదేది దాగదు. సామాన్య ప్రజల బిడ్డల పట్ల శ్రద్ధ వహించి అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన జరిగే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ డిమాండ్ చేశారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com